# సమస్యల వలయంలో బతుకమ్మకుంట కాలనీ



మురుగు కాలువ నిండా పేరుకుపోయిన మురుగునీరు, చెత్తాచెదారం



కాలనీలో మూతపడిన ప్రాథమిక పాఠశాల

- పడకేసిన పారిశుధ్యం
- అధ్వానంగా రహదారి
- మూతపడిన ప్రాథమిక పాఠశాల
- సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసుల వేడుకోలు

సారంగాపూర్, జూన్ 20: సారంగాపూర్ మండలం రంగపేట గ్రామంలోని బతుకమ్మకుంట కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. కాలనీలోని మురుగు కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు నీరంతా ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. అలాగే, రంగపేట గ్రామం నుంచి బతుకమ్మ కుంట వరకు ప్రధాన రహదారి వర్షం పడితే బురదమయంగా మారడంతో కాలనీవాసులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రంగపేట నుంచి ఆలూరు వరకు తారురోడ్డు నిర్మాణానికి 2024 అక్టోబర్‌లో రూ. 1.65 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తయినా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. అలాగే, కాలనీలోని ప్రాథమిక పాఠశాలను రెండేళ్ల క్రితం మూసి వేశారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

### సమస్యలను పరిష్కరించాలి



రంగపేట నుంచి బతుకమ్మకుంట కాలనీ మీదుగా ఆలూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 1.65 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. వర్షం పడితే రహదారి బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నం. మురుగు కాలువల్లో మురుగు నీరంతా బయటకు వెళ్లకపోవడంతో దోమలు పెరిగి కాలనీవాసులు వ్యాధులు బారిన పడుతున్నరు. అధికారులు స్పందించి బీటీ రోడ్డుతో పాటు మురుగు కాలువలు శుభ్రం చేయించి, మూతపడిన పాఠశాలను తెరిపించాలి.

-రామడుగు రవి, మాజీ ఉప సర్పంచ్, రంగపేట

### పారిశుధ్య నిర్వహణపై దృష్టిపెడుతం



బతుకమ్మకుంట కాలనీలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. పంచాయతీ సిబ్బందితో మురుగు కాలువలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. వీధుల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగిస్తాం. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపడుతాం.

-చౌడారపు గంగాధర్, ఎంపీడీవో, సారంగాపూర్

### ఉపాధ్యాయుడిని నియమిస్తాం

బతుకమ్మకుంటలో ప్రాథమిక పాఠశాలలో ఓ ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై నియమించి యథావిధిగా నడిపిస్తాం. పాఠశాలలో 2023లో ఒక ఉపాధ్యాయుడు ఉండగా, ఆయన అనారోగ్యంతో మృతి చెందడంతో మూతపడింది. ఉపాధ్యాయుడిని నియమించి గ్రామస్తుల సహకారంతో పాఠశాలను నడిపిస్తాం.

-కిశోర్, ఎంఈవో, సారంగాపూర్

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- నాగులపేట ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం



కోరుట్ల: నాగులపేట పాఠశాల ఆవరణలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, నాయకులు, తదితరులు

కోరుట్ల రూరల్, జూన్ 20: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండలంలోని నాగులపేట ప్రభుత్వ పాఠశాలలో మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి సొంత డబ్బులతో చేపడుతున్న ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు–మన బడి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, డైనింగ్ హాల్, వంటగదులు, ఇతర సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చీటి వెంకట రావు, నాయకులు సుధాకర్, నారాయణ రెడ్డి, రాజేందర్, ఖయ్యూం, గణేశ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి రూరల్, జూన్ 20: గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్లలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదర్‌రావు నిధులు రూ. ఐదు లక్షలు, వేంపేటలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత, విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి రోజూ వ్యాయామం చేస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. అందుకే గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, కార్యదర్శులు నారాయణ, అశోక్‌గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధి యంత్రం అందజేత

ఇబ్రహీంపట్నం, జూన్ 20: వేములకుర్తిలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీటి సౌకర్యార్థం ఇటీవల నిర్వహించిన క్రికెట్ టోర్నీలో గెలుపొందిన నగదుతో గోదూర్ రాయల్స్ క్రికెట్ జట్టు సభ్యులు నీటిశుద్ధి యంత్రం అందజేశారు. కాగా, జట్టు సభ్యులను గ్రామస్తులు అభినందించారు. క్రికెట్ జట్టు సభ్యుడు శ్రీకాంత్, ఉపాధ్యాయుడు శంకర్, నాయకులు రాజన్న, లింబాద్రి, వెంకటాద్రి పాల్గొన్నారు.

## గురుకులంలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

ధర్మపురి, జూన్ 20: ధర్మపురి పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఈనెల 25వ తేదీ వరకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాధాకిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్, ఎంఎస్‌టీఎస్, ఎంపీసీ, బీజెడ్సీ), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్), బీఏ (ఇపీఎస్)లో సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు సర్టిఫికెట్లతో కళాశాలలో జరుగుతున్న స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 80194 29413, 96769 67706, 95732 27028, 99484 52025లో సంప్రదించాలని కోరారు.

## క్షయ బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి

సారంగాపూర్, జూన్ 20: క్షయ బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో శుక్రవారం క్షయ వ్యాధిగ్రస్తులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో క్షయ వ్యాధిగ్రస్తులకు అవసరమైన చికిత్స అందిస్తామన్నారు. ఈ సమావేశంలో మండల వైద్యాధికారి రాధ, సీహెచ్‌వో కుద్దూస్, జిల్లా లీడ్ అధికారి రవి, మహేశ్, కిశోర్, తార, భారతి, అనిల్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్‌గల్‌లో వృద్ధురాలిపై కత్తితో దాడి

జగిత్యాల రూరల్, జూన్ 20: జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో వృద్ధురాలిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్‌గల్ గ్రామానికి చెందిన కల్లెడ కమల అనే వృద్ధురాలు ఒంటరిగా జీవిస్తున్నది. తన చెల్లెలు కూతురు సువర్ణకు కల్లెడ గ్రామానికి చెందిన హరీశ్‌తో ఎనిమిదేళ్ల వివాహం జరిగింది. హరీశ్ నిత్యం తాగి వచ్చి సువర్ణతో గొడవ పడేవాడు. దీంతో సువర్ణ రెండు నెలల క్రితం హైదరాబాద్‌లోని తన తల్లిగారింటికి వెళ్లిపోయింది. సువర్ణ కాపురానికి రాకపోవడానికి కమలే కారణమని హరీశ్ కక్ష పెంచుకొని కత్తితో దాడి చేశాడు. గమనించిన స్థానికులు కమలను జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు.

**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Branch Metpally , Dist. Jagityal agreed to accord Loan to **Borrower:** Nikhat Kouser W/o Abdul Nayeem, Age 39 Yrs, Occ: Business, R/o H.No. 12-63, Ailapur Village, Korutla Mandal, Jagtial (Dist) mortgage of the schedule referred property of **Nikhat Kouser & Abdul Nayeem** (Co-Borrowers). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

**SCHEDULE PROPERTY – A (Nikhat Kouser)**

The Tin roof House property wit Open land bearing H.No.1-1-1/5/6 in Survey No.762ఈ , admeasuring total area 1109.68 Sq.Yds equal to 927.80 Sq.Fts, out of which Tin Roof Plinth area 168.00 Sq.Fts or 18.66 Sq.Yds or 15.60 Sq.Mtrs, Open area 1091.02 Sq.Yds or 912.20 Sq.Mtrs, situated at Tatamma Temple Area, Korutla Town and Mandal, Jagtial District, under the limits of Korutla Municipality, within the jurisdiction of Regn.Sub Dist.Korutla Regn.Dist Karimnagar

**Bounded as below: East :** 30'-0" Feet Wide Road, **West :** Open land of Irfana Begum, **North:** Open land of Kotha Shankaraiah, **South** : House of Nikhat Kouser (H.No.1-1-5/6/1)

**SCHEDULE PROPERTY – B (Abdul Nayeem)**

The Tin roof House property wit Open land bearing H.No.1-1-1/5/6 in Survey No.762ఈ, admeasuring total area 758.33 Sq.Yds equal to 634.03 Sq.Fts, out of which Tin Roof Plinth area 180.00 Sq.Fts or 20.00 Sq.Yds or 16.72 Sq.Mtrs, Open area 738.33 Sq.Yds or 617.31 Sq.Mtrs, situated at Tatamma Temple Area, Korutla Town and Mandal, Jagtial District, under the limits of Korutla Municipality, within the jurisdiction of Regn.Sub Dist.Korutla Regn.Dist Karimnagar

**Bounded as below: East:** 30'-0" Feet Wide Road, **West:** Open land of Irfana Begum, **North:** House & Open Place of Abdul Nayeem (H.No.1-1-1/5/6), **South**: Open land of Katukam Divakar

**Sd/- R.JAGADISHWER RAO,** Advocate
Subhashnagar, Nizamabad, Cell:9848094409

## ప్రజారోగ్యాన్ని విస్మరించిన సర్కారు



మురుగు కాలువను పరిశీలిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

రాయికల్, జూన్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని విస్మరించిందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. రాయికల్ పట్టణంలోని పలు వార్డులను శుక్రవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం, అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు పేర్కొన్నారు. పారిశుధ్యం విషయంలో కనీసం శ్రద్ధ కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ, అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత కృషితోనే రాయికల్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా ఏర్పాటైందన్నారు. కల్వకుంట్ల కవిత నిజామాబాద్ ఎంపీగా ఉన్నప్పుడు పట్టణాభివృద్ధి కోసం రూ. 25 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్, కో–ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఉదయశ్రీ, నాయకులు మహేశ్ గౌడ్, తిరుపతి, ప్రశాంత్ రావు, రాం చంద్రం, వినోద్, ప్రసాద్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

రాయికల్, జూన్ 20: మండలంలోని మూటపెల్లి, చింతలూరు, ఒడ్డెలింగాపూర్, రామాజీపేట్, కుమ్మరిపెల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శుక్రవారం జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బర్కం మల్లేశ్, పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్, కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఉదయ శ్రీ, మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి, నాయకులు రామాపతి రావు, ప్రశాంత్ రావు, రంజిత్, లక్ష్మణ్, వేణు, మహేశ్‌గౌడ్, గంగారం, రాకేశ్, అంజయ్య, సంతోష్ రావు, సత్యం గౌడ్, రాంరెడ్డి, బేతి లక్ష్మారెడ్డి, రవీందర్ రావు, శ్రీను, అనుపురం రవి, శంకర్ నాయక్, రజినీకాంత్, ఈదుల లక్ష్మణ్, హరీశ్, గంగారెడ్డి, సంజీవ్ రెడ్డి, అజయ్, నవీన్, తిప్పిరెడ్డి, నరేశ్, రఘు, అజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఎంపికకు లక్కీడ్రా



విద్యార్థుల ఎంపికకు లక్కీడ్రా తీస్తున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల రూరల్, జూన్ 20: 2025–26 విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఒకటో తరగతి నాన్ రెసిడెన్షియల్, 5వ తరగతి రెసిడెన్షియల్‌లో ప్రవేశానికి శుక్రవారం అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆధ్వర్యంలో విద్యార్థుల ఎంపికకు లక్కీడ్రా నిర్వహించారు. ఒకటో తరగతికి 93 మంది, 5వ తరగతిలో 120 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకున్నారు. ఒకటో తరగతి నాన్ రెసిడెన్షియల్ 75 సీట్లు, 5వ తరగతి రెసిడెన్షియల్ 76 సీట్లకు లక్కీడ్రా ద్వారా విద్యార్థులను ఎంపిక చేశారు.

## ఈ-పాస్ ద్వారానే యూరియా విక్రయించాలి

కోరుట్ల, జూన్ 20: ఈ –పాస్ ద్వారానే యూరియా అమ్మకాలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. పట్టణంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లకు చెందిన వ్యవసాయాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులకు అందిస్తున్న వివిధ ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల భూవిస్తీర్ణాన్ని పరిగణలోకి తీసుకొని మొదటి దఫాకు సంబంధించిన యూరియా మాత్రమే అందించాలని సూచించారు. లారీలో వచ్చిన యూరియాను గోదాంలోకి తరలించి ఈ–పాస్ ద్వారా అమ్మకాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఏడీఏ రమేశ్, ఏవోలు నాగమణి, లావణ్య, రాజ్‌కుమార్, యోగిత, దీపిక పాల్గొన్నారు.



ఏవోలతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్

## సాగునీటి సమస్య రాకుండా చూడాలి

జగిత్యాల, జూన్ 20: జిల్లాలో సాగు నీటి సమస్య రాకుండా, పెండింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటి పారుదల శాఖ, భూసేకరణ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాగు నీటి సమస్యలు ఉండకూడదని, జిల్లాలో వివిధ స్థాయిల్లో పెండింగ్‌లో ఉన్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, పునరావాసం పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూసేకరణ, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులతో పాటు ఇతర ప్రాజెక్టుల కింద ఉన్న మిగిలిన భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. భారీ వర్షాలు కురవక ముందే కాలువలకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, జిల్లా ఇరిగేషన్ అధికారి రమేశ్, ఈఈలు, డీఈలు పాల్గొన్నారు. అనంతరం ఈపీఆర్, ఈజీఎస్, డీఈవో, అలాగే, ఈపీఆర్ ఇంజినీరింగ్, పంచాయతీరాజ్, డీఆర్డీవో, ఈజీఎస్‌డీవో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గ్రామ పంచాయతీ భవనాలు, మూత్రశాలలు, వంట గదుల నిర్మాణ పనులు ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, ఈపీఆర్ అధికారి లక్ష్మణ్ రావు, హౌసింగ్ పీడీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలి



గ్రామంలో వీధులను పరిశీలిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్, జూన్ 20: సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని లింగంపేట గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి మందులు అందజేయాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులు

మల్యాల/సారంగాపూర్/మేడిపల్లి, జూన్ 20: మల్యాల మండల వ్యాప్తంగా భూ సమస్యలపై 968 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కోట వసంత శుక్రవారం తెలిపారు. అలాగే, సారంగాపూర్ మండలంలో 1269, బీర్‌పూర్ మండలంలో 1478 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్లు వహీదొద్దీన్, సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్, మాజీ ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు. మేడిపల్లి మండలం తొంబర్‌రావుపేట గ్రామంలో భూసమస్యలపై 17 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ మునీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఆనంద్‌కుమార్, ఆర్ఐలు ప్రవీణ్, రమేశ్, రైతులు పాల్గొన్నారు.

## పోలీసులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



పోలీస్ డ్యూటీ మీట్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 20: పోలీసులు ఎప్పటికప్పుడు వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రెండో పోలీస్ డ్యూటీ మీట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పోలీసులు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి, నూతన ఆలోచనలను పంచుకోవడానికి చక్కని వేదికగా ఉంటుందన్నారు. కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్, బాంబు డిస్పోజల్, జాగిలాల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్, ఫొటో, వీడియోగ్రఫీ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబర్చిన వారిని జోనల్ స్థాయి డ్యూటీ మీట్‌కు ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్‌రావు, డీఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, రాములు, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రఫీ ఖాన్, శ్రీధర్, సుధాకర్, కరుణాకర్, ఆర్ఐలు కిరణ్‌కుమార్, వేణు, సైదులు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల నిర్వహణపై శిక్షణ

సారంగాపూర్, జూన్ 20: సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పనుల నిర్వహణ, నాణ్యత ప్రమాణాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఈసీ నవీన్, ఏపీవో శ్రీలత, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, మేట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

జగిత్యాల, జూన్ 20: జిల్లా కేంద్రంలోని 41వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, ఏవో శ్రీనివాస్, ఏఈ శరన్, బాలె శంకర్, రాజ్ కుమార్, రాజు, మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కోరుట్ల, జూన్ 20: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో గల పెద్దమ్మ ఆలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీటి వెంకట్రావు, పోగుల ఉమారాణి, బొమ్మ రాజేశం, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ధర్మపురి, జూన్ 20: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, మాతా శిశు సంరక్షణ కేంద్రాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. భవన నిర్మాణాల్లో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో ప్రహరీ నిర్మాణం, విద్యుత్, ప్లంబింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో రవీందర్, ఆర్ఎంవో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం


మెట్‌పల్లి, జూన్ 20: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడిగా వెల్మల శ్రీనివాసరావు, కార్యదర్శిగా సురకంటి జైపాల్‌రెడ్డి, కోశాధికారిగా వేముల చంద్రశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, లయన్స్ క్లబ్ సభ్యులు గుంటుక చంద్రప్రకాశ్, అనంతుల శివప్రసాద్, గుంటుక సురేశ్, గడ్డం శంకర్ రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, రాకేశ్, నాంపల్లి వేణు గోపాల్, పోలీస్ శ్రీనివాస్, ఆంజనేయులు, గంగుల మురళి, తుకారాం, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం

పెగడపల్లి, జూన్ 20: ఏడుమోటలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, నాయబ్ తహసీల్దార్ లాస్యశ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజినీకుమార్, మాజీ సర్పంచ్ రవినాయక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, నాయకులు తిరుపతి, తిరుపతిరెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

కోరుట్ల, జూన్ 20: ప్రతి ఒక్కరూ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ కోరారు. ఎఖీన్‌పూర్‌లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం పారిశుధ్య కార్మికులు ప్రజా మరుగుదొడ్లతో పాటు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చే వారు ప్రజా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా టాయ్‌లెట్స్ పరిసరాలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

## విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల రూరల్, జూన్ 20: మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని పోలీస్, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ వరకు మాదక ద్రవ్యాల వాడకం, రవాణాకు వ్యతిరేకంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 20న జిల్లా స్థాయి సమావేశం, 21న క్రీడల టోర్నమెంట్, అంతర్జాతీయ యోగాడే, జిల్లా డ్రగ్ ఫ్రీ క్రీడలు, యోగా నిర్వహణ, 22న అవగాహన సదస్సులు, 23న మొక్కలు నాటే కార్యక్రమం, 24న సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం, 25న పోస్టర్, కళా ప్రదర్శనల పోటీలు, 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ర్యాలీలు, ఫొటో ప్రదర్శన, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమాధికారి నరేశ్, వైద్యాధికారి ప్రమోద్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సాకేత్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

సారంగాపూర్, జూన్ 20: బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, లైబ్రేరియన్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థల పరిశీలన

జగిత్యాల, జూన్ 20: నూకపెల్లి డబుల్ బెడ్రూం కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల, పీహెచ్‌సీ ఏర్పాటు కోసం ఖాళీ స్థలాలను కలెక్టర్ బీ సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు కేటాయించిన లబ్ధిదారులకు సదుపాయాలు కల్పించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించి, పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సత్కారం



ఎంపీడీవో పద్మావతిని శాలువాతో సన్మానిస్తున్న కార్యదర్శులు

మేడిపల్లి, జూన్ 20: మేడిపల్లి మండల ఎంపీడీవోగా పద్మావతి బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, ఇళయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ బహూకరణ

కోరుట్ల, జూన్ 20: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గా సంఘం ప్రతినిధులు శుక్రవారం ఆండ్రాయిడ్ టీవీ బహూకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పోతని శ్రీలత, అనంతుల శివప్రసాద్, గుంటుక చంద్ర ప్రకాశ్, పోతని ప్రవీణ్‌కుమార్, ఆడెపు కమల, అల్లాడి శోభ, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, గుంటుక సురేశ్‌బాబు, వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, పాఠశాల కోశాధికారి నీలి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు గోవు వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ, టై, బెల్టుల ప్రదానం

పెగడపల్లి, జూన్ 20: పెగడపల్లి మండలం లింగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గల్ఫ్ ఫౌండేషన్, బీమ్‌సాగర్ మిత్ర మండలి ఆధ్వర్యంలో షూ, టై, బెల్టులు ప్రదానం చేయగా, శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం భారతి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, మాజీ ఎంపీటీసీ పూసాల శోభ–తిరుపతి, నాయకులు వీరేశం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.